ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.10.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్ శాసనసభ ఎన్నికలు వచ్చే నెల 6, 11 తేదీలలో రెండు దశల్లో జరుగుతాయి. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది. కాగా హైదరాబాద్ జూబ్లిహిల్స్ శాసన సభ ఉప ఎన్నికను వచ్చే నెల 11న నిర్వహిస్తారు.
2. ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు ప్రతిపక్ష పార్టీలతో సహా వివిధ పార్టీల సభాపక్ష నేతలతో సమావేశం కానున్నారు.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు ఢిల్లీలో ఆసియా ప్రీమియర్ టెలికాం & టెక్ సదస్సును, ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025 ను ప్రారంభిస్తారు.
4. రాజస్థాన్‌లో దానిమ్మ పంటలకు జరిగిన నష్టానికి గల కారణాన్ని గుర్తించడానికి తక్షణం అధ్యయనం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు.

--------------------------

**REV EC - BIHAR ELECTION**

బీహార్ శాసనసభ ఎన్నికలు వచ్చే నెల 6, 11 తేదీలలో రెండు దశల్లో జరుగుతాయి. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది. 243 మంది సభ్యుల బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నిన్న తేదీలను విడుదల చేసింది. దీంతో బీహార్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ...

**బైట్ ... జ్ఞానేశ్ కుమార్**

కాగా రాష్ట్రంలోని 7 కోట్ల 43 లక్షల మంది ఓటర్ల కోసం 90 వేల 712 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొదటి దశ ఓటింగ్‌కు ఈ నెల 10న నోటిఫికేషన్ జారీ

చేస్తామని, అభ్యర్థులు అక్టోబర్ 17 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. రెండవ దశ పోలింగ్‌కు ఈనెల 13న నోటిఫికేషన్ జారీ అవుతుందని, అక్టోబర్ 20 వరకు నామినేషన్ దాఖలు చేయవచ్చని చెప్పారు.

**NSD**

------------------------

**BY-ELECTIONS:**

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికను నవంబర్ 11న నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుందని భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.99 లక్షలు ఉండగా, వీరిలో 2 లక్షలకు పైగా పురుషులు, 1.91 లక్షలకు పైగా మహిళలు, 25 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఈ ఏడాది జూన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత ఈ ఉప ఎన్నిక తప్పనిసరి అయింది.

**NSD**

------------------------

**VP - LEADERS OF UPPER HOUSE**

ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు ప్రతిపక్ష పార్టీలతో సహా వివిధ పార్టీల సభాపక్ష నేతలతో సమావేశం కానున్నారు. ఎన్నికైన ప్రతినిధులతో ఆయన ఎగువ సభ ఛైర్మన్‌గా తొలిసారిగా సమావేశం కానున్నారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందస్తు సూచనగా ఈ సమావేశాన్ని భావిస్తున్నారు. రాబోయే సెషన్‌లో సభ సజావుగా సాగడంపై చర్చలు కూడా జరుపుతారు. అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్‌డిఎ నామినేట్ చేసిన అభ్యర్థి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 9న 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 12న బాధ్యతలు స్వీకరించారు.

**NSD**

------------------------

**REV. PM - MOBILE CONGRESS**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు ఢిల్లీలో ఆసియా ప్రీమియర్ టెలికాం & టెక్ సదస్సును, ఇండియా మొబైల్ కాంగ్రెస్ (IMC) 2025 ను ప్రారంభిస్తారు. ఈ మెగా సదస్సు ఈ నెల 8 నుండి 11 వరకు

నాలుగు రోజుల పాటు న్యూఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుంది. ఈ సదస్సు ఇతివృత్తం "ఇన్నోవేట్ టు ట్రాన్స్ ఫార్మ్" IMC 2025 టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాలలో స్వావలంబన ఆత్మనిర్భర్ భారత్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సదస్సుకు 1.5 లక్షలకు పైగా సందర్శకులు, 7,000 మందికి పైగా ప్రపంచ ప్రతినిధులు, 400 మందికి పైగా ప్రదర్శనకారులు విచ్చేస్తారని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ భావిస్తోంది. IMC 2025లో ఆరు ప్రధాన ప్రపంచ శిఖరాగ్ర సమావేశాలు ఉంటాయి.

**NSD**

------------------------

**AGRI- CROPS**

రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో దానిమ్మ పంటలకు జరిగిన నష్టానికి గల కారణాన్ని గుర్తించడానికి తక్షణం అధ్యయనం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. 'తిక్రి' వ్యాధితో సహా వివిధ వ్యాధుల వల్ల పంటలకు జరిగిన నష్టం గురించి వచ్చిన ఫిర్యాదులను చౌహాన్ పరిశీలించారు. బాధిత ప్రాంతాలను త్వరగా సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేయడానికి ప్రత్యేక శాస్త్రవేత్తల బృందాన్ని నియమించాలని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖను, భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది.

**NSD**

------------------------

**JAL SHAKTHI:**

దేశంలో గ్రామీణ నీరు, పారిశుధ్య సేవల సమర్థవంతమైన ప్రణాళిక, పర్యవేక్షణకు మద్దతు ఇచ్చే బలమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి కేంద్ర తాగునీరు, పారిశుధ్య శాఖ ఒక ఒప్పందంపై సంతకం చేసింది. జల్ శక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ విభాగం, న్యూఢిల్లీలోని భాస్కరాచార్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో-ఇన్ఫర్మేటిక్స్ తో ఒక అవగాహన పత్రంపై సంతకం చేసింది. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) పోర్టల్‌ల కోసం భౌగోళిక సమాచార వ్యవస్థ-సమీకృత, నిర్ణయాత్మక వేదిక అభివృద్ధికి ఈ ఒప్పందం సహాయపడుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------
**MSME- TRAINING PROGRAM**

కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MSME) నిన్న న్యూఢిల్లీలో భారత ఎంటర్‌ప్రైజ్ అభివృద్ధి సర్వీస్‌లో కొత్తగా నియామకం పొందిన వారి కోసం రెండు వారాల రెసిడెన్షియల్ ఇండక్షన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో MSME కార్యదర్శి S.C.L దాస్ మాట్లాడుతూ, ప్రజా సేవకు సమగ్రత, సామర్థ్యం అత్యంత ముఖ్యమైనవని, జ్ఞానం, నైపుణ్యాలతో దేశానికి సేవ చేయడం యువత బాధ్యత అని అన్నారు.

**NSD**

------------------------
**VP - PARA ATHLETE**

న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ పారా-అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లలో భారత పారా-అథ్లెట్ జట్టు చూపిన ప్రతిభను ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అభినందించారు. 22 పతకాలు సాధించడం ద్వారా, పారా-అథ్లెట్లు తమ సామర్థ్యాన్ని నిరూపించారని దృఢ సంకల్పంతో విజయం సాధించి దేశానికి స్ఫూర్తినిచ్చారని రాధాకృష్ణన్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

------------------------
**NT IMD WEATHER**

పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో  రాబోయే 36 గంటలు నిరంతర వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అప్రమత్తం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పంజాబ్‌లోని ఎనిమిది జిల్లాలు ఆరెంజ్ అలర్ట్ లో ఉన్నాయని IMD డైరెక్టర్ సురేందర్ పాల్ తెలిపారు.  వీటిలో వాయువ్య పంజాబ్, మాల్వాలోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో పఠాన్‌కోట్, గురుదాస్‌పూర్, జలంధర్, లూధియానా, ఫిరోజ్‌పూర్ ఉన్నాయి. వాయువ్య హర్యానాలోని అంబాలా, పంచకుల, కైతాల్, కర్నాల్ హిసార్ వంటి ప్రాంతాలకు భారీ వర్ష హెచ్చరికలు జారీ చేసినట్లు సురేందర్ పాల్ తెలిపారు.

**NSD**

------------------------
**TRUMP-TARIFFS**

నవంబర్ 1 నుండి ఇతర దేశాల నుండి అమెరికాకు వచ్చే అన్ని మధ్యతరహా హెవీ డ్యూటీ ట్రక్కులపై ప్రభుత్వం 25 శాతం సుంకాలను విధిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

ప్రకటించారు. జాతీయ ఆర్థిక వ్యవస్థకు అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమ మూలస్తంభంగా ఉందని, ఇది మొత్తం దేశీయ సరుకు రవాణాలో దాదాపు 73 శాతంగా ఉందని అమెరికన్ ట్రక్కింగ్ సంఘాలు తెలిపాయి. దాదాపు రెండు మిలియన్ల మంది అమెరికన్లు హెవీ, ట్రాక్టర్-ట్రైలర్ ట్రక్ డ్రైవర్లుగా పనిచేస్తున్నని యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ తెలియజేసింది. ఇంకా చాలా మంది మెకానిక్‌లుగా, సహాయక సిబ్బందిగా పనిచేస్తున్నారు.

**NSD**

**-----------------------**

**NCB-SSB DRUGS**

ఇండో-నేపాల్ సరిహద్దులో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సహాయ సహకారాలను సమన్వయాన్ని పెంచుకోవాలని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (NCB) సశస్త్ర సీమా బల్ (SSB) నిర్ణయించాయి. NCB డైరెక్టర్ జనరల్ అనురాగ్ గార్గ్ DG SSB సంజయ్ సింఘాల్ నిన్న న్యూఢిల్లీలో ఈ విషయంపై చర్చించారు. ఈ సమావేశంలో నిఘా భాగస్వామ్యం, సమన్వయం, ఉమ్మడి కార్యకలాపాలు, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు.

**NSD**

**-----------------------**

**SANJIO EP-I 06.10.2025**

**MSME- TRAINING PROGRAM**

Ministry of Micro,Small & Medium Enterprises (MSME) today inaugurated the two two-week residential Induction Training Programme for new recruits of the Indian Enterprise Development Service in New Delhi. Addressing the event, secretary of MSME, S.C.L Das said that the integrity and efficiency are most important for public service and it is young recruits' responsibility to serve the nation with knowledge and skills. He also added that recruits must dedicate themselves to the nations' progress by serving the nation and fulfilling the vision of Viksit Bharat.

**<<<>>> SHIVANG/ 2057 HRS**

**SHUKLA:JAIRAJ MP-I 07.10.2025**

**REV. PM - MOBILE CONGRESS**

Prime Minister Narendra Modi will inaugurate Asia's Premier Telecom & Tech Event, India Mobile Congress (IMC) 2025 in the national capital **tomorrow.** The four-day mega event will be held from October 8 to 11 at New Delhi's Yashobhoomi Convention Centre. The theme of the event is "Innovate to Transform," and IMC 2025 aims to promote self-reliance and Atmanirbhar Bharat in the fields of telecommunications and digital technology. The key focus areas will include the 6G ecosystem, cybersecurity, satellite communication, artificial intelligence, the Internet of Things, and telecom manufacturing. Ahead of the upcoming event, Union Minister for Communications Jyotiraditya M. Scindia visited the India Mobile Congress (IMC) 2025 venue at Yashobhoomi, Dwarka, yesterday to review the final preparations. According to the Ministry of Communications, the event is expected to attract over 1.5 lakh visitors, more than 7,000 global delegates and over 400 exhibitors. The IMC 2025 will feature six major global summits, each representing the frontiers of digital innovation. These include the International Bharat 6G Symposium, which will showcase India's leadership in 6G research through the Bharat 6G Alliance.

**PIB/0413**

**VP - LEADERS OF UPPER HOUSE**

Vice President and Chairman of Rajya Sabha, C P Radhakrishnan is slated to meet floor leaders of different parties, including Opposition parties, today marking his first formal interaction as Chairman of the Upper House with the elected representatives. The meeting is a precursor to the Winter Session of Parliament, likely to begin next month. The VP's formal meeting with floor leaders may also feature discussions on the smooth functioning of the House during the upcoming session. Mr Radhakrishnan, the candidate nominated by the ruling National Democratic Alliance (NDA), was elected as the 15th Vice President of India on September 9 and assumed charge on September 12.

Yesterday, Vice-President visited the Rajya Sabha Secretariat. During the visit, he interacted with the officials of the Secretariat and reviewed its functioning, including its role in providing legislative, administrative, and

procedural support to the House and its Members.

**SHUKLA MP- I 07.10.2025**
**NCB-SSB DRUGS**

Narcotics Control Bureau (NCB) and Sashastra Seema Bal (SSB) have decided to enhance coordination against drug trafficking on the Indo-Nepal border. Director General of NCB Anurag Garg and DG SSB Sanjay Singhal discussed the matter in New Delhi yesterday. The focus of the meeting was on intelligence sharing and real-time coordination, joint operations and capacity building initiatives, leveraging SSB's border presence for effective interdiction and reinforcing NCB-SSB synergy to curb cross-border smuggling. The meeting reaffirmed commitment to national security, disrupting trafficking networks and protecting youth from drug abuse through stronger cooperation at vulnerable border points.

**CB/ANUPAM/0431**

**JEETENDRA NP-I 06-10-2025**
**NT IMD WEATHER**

The India Meteorological Department today issued an orange alert for Punjab and Haryana, predicting continuous rainfall for the next 36 hours. IMD Director, Surender Paul stated that eight districts of Punjab are under orange alert, which include parts of north-western Punjab and Malwa. These districts include Pathankot, Gurdaspur, Jalandhar, Ludhiana, and Ferozepur. Additionally, Paul reported that heavy rain warnings have been issued for areas including Ambala, Panchkula, Kaithal, Karnal, and Hisar in northwestern Haryana. Meanwhile, Himachal Pradesh's capital Shimla and several parts of the state witnessed a sharp drop in temperature today as the weather took a sudden turn.

NET/0257HRS

**SHUKLA MP-II**
**07.10.2025**
**TRUMP-TARIFFS**

US President Donald Trump has announced that his administration will impose 25 per cent tariffs on all medium and heavy-duty trucks coming

into the US from other countries starting from November 1.

The US trucking industry is a cornerstone of the national economy, moving roughly 73 per cent of all domestic freight, according to the American Trucking Associations. Around two million Americans work as heavy and tractor-trailer truck drivers, with many more employed as mechanics and support staff, according to data provided by the US Chamber of Commerce. The top five import countries by customs value are Mexico, Canada, Japan, Germany and Finland.

Currently, under existing trade agreements with Japan and the European Union, the US levies 15 per cent tariffs on light-duty vehicles, but it remains unclear if that rate will apply to larger vehicles following the new decision.

**SANJIO EP-I 06.10.2025**

**VP - PARA ATHLETE**

Vice President C P Radhakrishnan today congratulated the Indian para-athlete team for their performance at the World Para-Athletics Championships held in New Delhi. In a social media post, Mr Radhakrishnan said that by securing 22 medals, the para-athletes have inspired the nation with their resilience, spirit, and determination.

The Vice President hailed the milestone and emphasized that this achievement will provide a strong foundation for the future growth of para-sports in the country. He further expressed hope that the accomplishment will strengthen the movement for inclusivity and excellence in sports.

**SAMARTH/SAKLEN/2002 HRS**

**SANJIO EP-I**

**06-10-2025**

**AGRI- CROPS**

Union Minister for Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan has ordered for an immediate study to identify the cause of damage to pomegranate crops in Balotra district and adjoining

pomegranate-growing regions of Rajasthan. Mr Chouhan took cognisance of the reports and complaints regarding damage to the crops caused by various diseases, including the ‘Tikri’ disease. Ministry of Agriculture and Farmers' Welfare  has instructed the Director General of the Indian Council of Agricultural Research to deploy a special team of scientists to visit the affected areas at the earliest and assess the situation on the ground. The team will carry out a detailed study to identify the causes of the disease outbreak, review the existing management practices, and examine the techniques being adopted by farmers for pomegranate cultivation. Mr Chouhan stated that a comprehensive action plan will be prepared based on the findings of the ICAR scientific team. The plan will include measures for pruning, disease management, optimal use of fertilisers and pesticides, and the promotion of modern horticultural practices to restore crop health and prevent recurrence.The Minister assured that affected farmers will receive full technical support and training to enhance pomegranate quality and disease management. Mr Chouhan  reiterated the government’s commitment to ensuring that farmers’ problems are resolved promptly, and that their productivity and income see sustained improvement through collective and scientific action.

**<><> Anand/ 2048**